నమస్తే తెలంగాణ

# హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో జైపాల్ రెడ్డి పాత్ర కీలకం

## మెట్రో ఎం.డీ ఎన్వీఎస్ రెడ్డి

సిటీబ్యూరో, జనవరి 16 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహానగరానికి మెట్రో రైలు ప్రాజెక్టును మంజూరు చేయడంలో దివంగత మాజీ కేంద్ర మంత్రి, ఎస్.జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని మెట్రో ఎం.డీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మంగళవారం జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో ఉన్న ఆయన సమాధి వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును అప్పటి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆ సమయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న జైపాల్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులతో పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌కు ఆమోదింపజేశారు. అలాగే మెట్రో రైలు ప్రాజెక్టులో స్టాండర్డ్ గేజ్‌ను అనుసరించాలనే విధానానికి భారతీయ రైల్వే వ్యతిరేకించడంతో దేశంలోని ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, బెంగళూరు మెట్రో రైలు ప్రాజెక్టులు గేజ్ సమస్యపై నిలిచిపోయాయి. దానిపై జైపాల్ రెడ్డి తీసుకున్న చొరవతో హైదరాబాద్‌తో పాటు దేశంలోని ఇతర మెట్రో రైలు ప్రాజెక్టులు విజయవంతంగా చేపట్టడానికి కారణమైందని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.

17/01/2024 | Hyderabad | Page : 4
Source : https://epaper.ntnews.com/